# కామెడీ కథల పోటీలో థర్డ్ ప్రైజ్ (రు.2000) పొందిన కథ

''విజయవాడ నుండి సికింద్రాబాద్ వెళ్ళవలసిన శాతవాహన ఎక్స్‌ప్రెస్ మూడవ నెంబరు ప్లాట్‌ఫాం మీద బయలు దేరుటకు సిద్ధముగా వున్నది...'' అని తెలుగులో అయిపోయాక మిగిలిన భాషలలో ప్రకటన కొనసాగింది.

గౌతమ్ ప్లాట్‌ఫాం మీద అసహనంగా నిలబడ్డాడు. ఎంతకూ రాని స్నేహితుడు బాలరాజు కోసం చిరాకుగా ఎదురుచూస్తున్న అతనికి ఆ ప్రకటన విసుగు కలిగించింది. 'వెళ్ళవలసినట... అంటే వెళ్ళదా? లేకపోతే మధ్యలో ఏదయినా ప్రమాదం జరిగి గమ్యం చేరకపోయినా మా పూచీ లేదని రైల్వేవారు ముందుగానే డిక్లేర్ చేస్తున్నారా?' బూట్ కాలితో నేలని గట్టిగా తన్నాడు గౌతమ్. ఎక్కడినుండో విజిల్ వినబడింది గాని బాలరాజు పత్తాలేడు.

# ప్రేమదాహం

వారి స్నేహితుడు వినయ్ పెళ్ళి ఆ రాత్రి హైదరాబాద్‌లో వుంది. గౌతమ్, బాలరాజు ఆ పెళ్ళికి వెళ్ళాలని సరదాగా ప్లాన్ చేసుకున్నారు. సరాసరి స్టేషన్‌కి వస్తానని అన్నాడు బాలరాజు. అతని జ్ఞాపకశక్తిమీద అంతగా నమ్మకం లేని గౌతమ్ పొద్దున్నే అతనికి ఫోన్ చేశాడు. చాలాసేపు రింగ్ అయ్యాక గాని ఫోన్ ఎత్తలేదు బాలరాజు.

''హల్లో! నేను గౌతమ్‌ని. ఈ రోజు వినయ్‌గాడి పెళ్ళికి వెళ్ళాలి గుర్తుందా?''

నీళ్ళ సీసాని తలకిందులుగా పెడితే నీళ్ళు బయటికి గాలి సీసాలోకి ఒకేసారి వెడుతుంటే వచ్చే శబ్దం వినబడింది గౌతమ్‌కి. 'ఒరేయ్ వింటున్నావా? అడిగాడు.

''పాపం!'' అన్నాడు జవాబుగా బాలరాజు.

''శుభమా అని వాడి పెళ్ళి జరుగుతుంటే పాపం ఏమిట్రా?''

''పెళ్ళి అన్న ఆలోచన పుట్టిందంటే పూర్వజన్మలో ఎంతోకొంత పాపం చేసి వుండాలి నాయనా!'' అన్నాడు బాలరాజు ఆవలిస్తూ. ''అవునూ ఇప్పుడు టైం ఎంతయింది?''

గౌతమ్‌కి కంగారు పుట్టింది. ఒరేయ్! ఇంకో గంటలో ట్రైన్ బయల్దేరుతుంది. ఇంతా చేసి నువ్వు తయారు అవలేదా?''

బోలుగా నవ్వాడు బాలరాజు. ఇంతా కాదు... ఎంతో చేసి నేను నిన్ననే తయారయ్యాను. అన్నింటికీ తయారయ్యాను... అది అలా వుంచుగాని ఎన్ని డ్రెస్‌లు తీసుకు వెడుతున్నావ్?''

''మనం వుండేది ఒక్కరోజే కదా? రెండు డ్రెస్‌లు చాలుగా... ఎందుకు?'' అడిగాడు గౌతమ్. బాలరాజు మాటలు అతనికి ఏం అర్థం కావడం లేదు.

''అయితే యింకో రెండు పడెయ్యి. లుంగీ టవలు కూడా నాకోసం తీసుకురా! సోపు, పేస్టూ కూడా రేజర్ బ్లేడు కూడా...''

''టూత్ బ్రష్ అక్కర్లేదా? టంగ్ క్లీనర్ వద్దా?'' కసిగా అడిగాడు గౌతమ్.

''కొత్తవి కావాలా, నేను వాడినవి ఫర్వాలేదా?''

''ఆగు. ఆలోచిస్తున్నాను''

''ఏమిటి ఆలోచించేది... నీ మొహం! పెళ్ళికి వెడుతూ టూత్‌బ్రష్ కూడా తీసుకు వెళ్ళవా?''

''నా ఆలోచన దాని గురించి కాదు. అవహేళన చేసే మిత్రుడు... అర్థం చేసుకోని భార్య... ఇద్దరిలో ద్రోహులు ఎవరా అని''

గౌతమ్‌కి అంతా అయోమయంగా వుంది. పొద్దున్నే పజిల్స్ సాధించే మూడ్‌లో లేడు అతను.

''నువ్వు ఏదో పైత్యంగా మాట్లాడుతున్నావు గాని త్వరగా స్టేషన్‌కి తగలడు. మన కోచ్ నెంబర్ యస్ ఏడు. నువ్వు ముందుగా వచ్చి ఏడు. అన్నట్టు వెడ్డింగ్ కార్డు తీసుకురా, మర్చిపోకు. అడ్రస్ వెతుక్కోవాలి''

''సరే!'' అని ఫోన్ పెట్టేశాడు బాలరాజు.

అప్పుడు అలా సరే అన్నవాడు ఇప్పుడు ట్రైన్ కదిలే టైం అవుతున్నా రాకపోవటం ఏమిటి? వాడి ప్రవర్తన మాటలు అంత చిత్రంగా ఎందుకు వున్నాయి? అన్న ప్రశ్నలు గౌతమ్‌ని ఇబ్బంది పెట్ట సాగాయి. అతని ఆలోచనలు తెగలేదుగాని దూరంగా గుంపుల మధ్య బాలరాజు తల కనబడింది.

ట్రైన్ కదలటానికి యింకా తొమ్మిది గంటల డెబ్బై నిమిషాల టైం వుందన్నంత నింపాదిగా రెండు చేతులూ వూపుకుంటూ వస్తున్న బాలరాజును చూస్తే ఒళ్ళు మండిపోయింది గౌతమ్‌కి. ఎదురు వెళ్ళి రెండు భుజాల మీద చరిచి రెండు చేతులూ పట్టుకుని గట్టిగా లాగుతూ ''మూడు రోజుల నుండి నిద్ర... నాలుగు రోజుల నుండి తిండి, ఐదు పూటల నుండి కాఫీ మోహం చూడని వాడిలాగా ఆ వెర్రి చూపులు ఏమిటి? ఏమయింది?'' అడిగాడు.

బాలరాజు వెంటనే జవాబు ఇవ్వలేదు. రెండు చేతులూ విడిపించుకుని జేబులోంచి పాన్ తీసి, ''జర్దాపాన్ లేక కారా కిళ్ళీ'' అని నోట్లో పెట్టుకున్నాడు. ఇంకో జేబులోంచి గుట్కా పాకెట్ తీసి 'గుట్కా' అని ప్రదర్శించి చించి నోట్లో పోసుకున్నాడు. తర్వాత తాపీగా సిగరెట్ పాకెట్ తీసి ''ఐదు ఐదు ఐదు అనగా త్రిబుల్ ఫైవ్'' అని ప్రకటించి వెలిగించాడు.

గౌతమ్ నిర్ఘాంతపోయాడు. ట్రైన్ మెల్లగా కదలటం అతను ఐదు క్షణాల తర్వాత గమనించాడు. అలవాటు లేని సిగరెట్ పొగకి ఉక్కిరి బిక్కిరి అవుతూనే ''ఎక్కు... ట్రైన్ ఎక్కు'' అని హెచ్చరించాడు బాలరాజు. మిత్రులు యిద్దరూ మొత్తం మీద వేగం పుంజుకుంటున్న ట్రైన్ ఎక్కారు.

''ఎక్... ఎక్...'' అన్నాడు బాలరాజు.

''ఎక్కాను కదరా! ఇంకా నీ గోల ఏమిటి?'' చిరాగ్గా అడిగాడు గౌతమ్.

''అయినా ఇదంతా ఏమిట్రా? చిత్ర చూస్తే...''

''ఎక్...(ఎక్)... ఎక్ అంటే ఎక్కిళ్ళ తాలూకా ఎక్ (ఎక్) అన్నమాట. ఎక్కు ఎక్కు (ఎక్) కాదన్నమాట (ఎక్...ఎక్)'' అన్నాడు బాలరాజు. జర్దాపాన్ అలవాటు లేని అతనికి ఎక్కిళ్ళు వచ్చాయి. ''చిత్రమీద కోపంతోనే ఇదంతా చేస్తున్నా...'' అంటూ ఎక్‌లు మిళితమైన భాషలో

తనకి భార్య చిత్రకి జరిగిన పో ్టట వివరించాడు.

ఆ క్రితం రోజు చిత్ర పుట్ట ర రోజుట. అది వారి పెళ్ళి అయ్యాక వచ్చిన ుదటి పుట్టిన రోజు. ఆ సంగతే జ్ఞాపకం లేదు బాలరా జుకి.

''మీ పుట్టిన రోజున నేనేం ేశానో ఒకసారి గుర్తుచేసుకోండి. నేను పొద్దున్నే తలంటి పోసుకుని కొత్త పట్టుచీర కట్టుకుని లక్ష్మీదేవి ఁ గా లక్ష ణంగా తయారయి మిమ్మల్ని నిద్రలేపి పుట్టిన రోజు శుభాకాంక్షలు చె ప్పాను. నా పుట్టిన రోజు నాడు మీరేం చే ారు?'' నిలదీసింది చిత్ర.

''అదికాదు చిత్రా! నాకు ుస్సలు గుర్తులేదు. మరిచిపోయాను''

''పెళ్ళాం అంటే ప్రేమ ుంటే మరిచిపోతారా?''

''చిత్రంగా మాట్లాడుతున ువు. ప్రేమకి మతిమరుపుకి సంబ ధం ఏమిటి?''

''అది మతిమరుపు కాదు. శ్రద్ధ లేకపోవటం. యిష్టం లేకపోవ ం. అభిమానం లేకపోవడం. అం ే క్లుప్తంగా చెప్పాలంటే ప్రేమ లేకపోవడం! నా పుట్టిన రోజు కాబట్టి మరిచి పోయారు. మిగతా అన్నీ బాగానే గుర్తుం టున్నాయి కదా!'' ఖండితంగా చెప్పింది చిత్ర.

''భలేదానివే! పెళ్ళయ్యాక ేను చాలా మరి చిపోయాను. పేకాట, స్నేహి తులతో సిని మాలు... ఇవన్నీ మరచిపోయ ాను'' అన్నాడు బాలరాజు గడుసుగా.

''అవన్నీ మరచిపోయిన ందుకు బాధగా వుందా?'' అడిగింది చిత్ర.

''అడుగుతున్నావు కాబట్ట చెబుతున్నాను. అవును బాధగా వుంది!''


''అయితే ఆనందంగా ి నే చేస్తూ వుండండి. నేను పుట్టింటికి ెళ తాను''

''అవి చేయలేనని అనుక ంటు న్నావు కాబోలు. అవేకావు ఇంకా ఎన్నో చేయగలనని నిరూపిస్తా'' అన్నా ప పంతంగా బాల రాజు.

అదీ కథ... అదంతా గౌత ుకి వివరిస్తూ చివ రిగా-''పెళ్ళి చేసుకోవడం అం త బుద్ధి తక్కువ పని... ఎక్... యింకోటి లేదు' అన్నాడు బాల

ాజు ముక్తాయింపుగా.

ే తమ్ తల పట్టుకున్నాడు. ''ఒరేయ్! ఎంతో



సరదాగా వినయ్‌గాడి పెళ్ళికి హైదరాబాద్ ట్రిప్ ప్లాన్ చేశాం కదరా! ఇలా అయిందే మిటి?''

మూడో జర్దా తింటుం డగా బాలరాజు ఎక్కిళ్ళు తగ్గి పోయాయి. ''నేను పెళ్ళికి రాకూడదు అనుకున్నాను. యింకా సమయం మించిపోలేదు, పెళ్ళిమా నెయ్యి అని వినయ్‌గాడికి చెప్పాలని వస్తున్నాను'' ఒకేసారి రెండు గుట్కా పాకెట్లు చించుతూ అన్నాడు బాలరాజు.

''నీకో నమస్కారం! అంతపని చేయకు! నేనే చిత్రకి చెబుతాను. గాంధీగారి పుట్టిన రోజు ఆగస్టు పదిహేను అని అనుకునే అమాయకుడు వీడు.

శ్రీఉదయిని

కొస్త క్షమించమని... సరేనా? న వ్వుమటుకు విన య్‌గాడి బుర్ర తినకు''

★★★

సికింద్రాబాద్ స్టేషన్లో ట్రైన్ ఆగాక అడిగాడు గౌతమ్ ''ఇప్పుడు మనం ఎక్క కె వెళ్ళాలి?''

''నాది గమ్యం లేని పయ ం. తీరం చేరని జీవనం'' ప్రకటించాడు బాలరా .

''అవునూ సిగార్ మంచిదా గరెట్ చెడ్డదా?'' అడిగాడు జేబులోంచి రెండూ సి.

''మనం శుభకార్యానికి వెడు న్నాం. నీ బికారి మాటలు బోడి సందేహాలు పెయ్యి! వెడ్డింగ్ కార్డు తీసుకొచ్చావు కదా! కార్డు బయటకి తీసి అడ్రెస్ చూడు!''

''పెళ్ళి మిథ్య... శుభలేఖ యింకా పెద్ద మిథ్య!'' అన్నాడు బాలరాజు.

## అమీషా ఫాన్స్

ఇది విన్నారా? అమీషా పటేల్‌ ఇండియాలోనే కాదు, పాకిస్తాన్‌లో కూడా ఫాన్స్ వున్నారండీ! 'గదర్' సినిమాలో ముస్లిమ్ యువతిగా ఆమెను చూసినప్పటి నుంచీ తెగ ఫాన్స్ మొదలయ్యారట. రెగ్యులర్‌గా ఫోన్స్‌లో టచ్‌లో వుంటారట కూడా. అంతే కాదు, ఈమధ్య ఓ ఫాన్ ఫోన్ చేసి వాళ్ల అమ్మాయికి 'అమీషా' అనే పేరు పెట్టినట్టు చెప్పారట. యుద్ధం గొడవలో వున్నా లాడె భయం వున్నా... ఫాన్స్ దారి ఫాన్స్‌దే కదూ!

అగ్గిపుల్లతో సిగ ట్ వెలిగించి రెండు దమ్ములు లాగి దాంతో సిగార్ వెలిగించాడు.

హతాశుడయ్యాడు గౌతమ్.

ఆరోజన హైద్రాబాద్‌లో వందల సంఖ్యలో పెళ్ళిళ్ళు జరుగుతున యట. దాంతో మ్యారేజ్ హాలు దొరకక క ్యదాత యింటి దగ్గరే పెళ్ళి చేస్తున్నాడు. ఇ ్పుడు కార్డు లేకపోతే అడ్రెస్ ఎలా? గౌ మ్‌కి గణిత ప్రావీణ్యం వుందిగాని, హై ద్రా బాద్ ఎడ్రెస్‌లలో వుండే ఒకటి ష్ తొమ్మిది డాష్, రెండువందల మ ప్ప తొమ్మిది డాష్ ఇరవై ఏడు బై రెండ బి బై నాలుగు అన్న అంకెలన్నీ గుర్తు ను కోవటం కష్టమే! ఈ కంగారులో పె ళ్ళి కూతురి పేరు ఆమె తండ్రి పేరు క డా మర్చిపోయాడు గౌతమ్. ''ఇ ుడేం చేయాలి?'' అప్రయత్నంగా పైకి అ న్నాడు.

''ఇంకో సిగరెట్ వెలిగించాలి'' అన్నాడు బాలరాజు ముక్కునుండి పొగ వద ాలని విఫల యత్నం చేస్తూ.

''నీ సిగరెట్‌ని తగలబెట్టా...''

''నేను యిప్పుడు అదే చేస్తున్నా ు'' చిద్విలాసంగా అన్నాడు బాలరాజు.

''హు!'' అన్నాడు కోపంగా గౌతమ్.

''పెళ్ళి విద్యానగర్‌లో అని తెలుసుకదా. అక్కడ వెదుకుదాం రా!''

ఎక్కడికి అని అడగకుండానే ఇరవై రూపాయలు ఎక్స్ట్రా అడిగాడు ఆటోడ్రైవర్. అరగంట విద్యా గర్ తిరిగారు. పెళ్ళికూతురి పేరు తెలియదు కద అందుకని డాష్ వెడ్స్ వినయ్ అన్న పూల అలంకరణ కోసం వెతికారు. లాభం లేకపోయింది.

''ఏమిటి సార్! ఇంకా ఎంత సేపు వెతుకుతారు?'' ఆటోడ్రైవర్ అడిగాడు.

బాలరాజు అతని భుజం తట్టి అడిగాడు, ''నీకు పెళ్ళయిందా?''

''ఇంకా లేదు!''

''అదృష్టవంతుడివి! చూడు ఈరోజు ఎంత మంది పెళ్ళి చేసుకుని గోతిలోకి దిగుతున్నారో! వాళ్ళని చూసి జాలి పడాలిగాని, కోపం ఎందుకు? ఇంద ఈ కిళ్లీ తీసుకో!'' ఆప్యాయంగా ఇచ్చాడు బాలరాజు.

గౌతమ్ కోపం పెరిగింది.

ఆటో దిగి

అటూ

ఇటూ



చూశాడు. నిముషం తర్వాత అనుకోకుండా వినయ్ మేనకోడలు కనబడింది.

విజయవాడలో వినయ్ తన అక్కయ్య ఇంట్లో వుండేవాడు. గౌతమ్ అతని కోసం వెళ్ళినప్పుడల్లా వినయ్ మేనకోడలితో ఆడుకునేవాడు. ఆ రెండేళ్ళ పాప ఇప్పుడు అతను బహుమతిగా ఇచ్చిన ఫ్రాక్‌లో వుండటంతో గుర్తుపట్టేశాడు గౌతమ్. అయితే గొడవ ఏమిటంటే వినయ్ పెళ్ళి ఎక్కడ జరుగుతున్నదో ఆ పాప చెప్పలేదు. అందుకనే పాపను ఎత్తుకున్న యువతి నుండి సమాచారం రాబట్టాలన్న మాట!

గౌతమ్ హడావిడిగా ఆ యువతిని వెంబడించి రెండుసార్లు ఏమండీ అని పిలిచి మూడోసారి హలోగా పిలుపు మార్చి ఆమెని ఆపగలిగాడు. ఆమె వెనక్కి తిరిగింది. గౌతమ్ స్థాణువులాగా నిలబడిపోయాడు. అతని బుర్ర తాత్కాలికంగా పనిచేయడం లేదు అన్న బోర్డు తగిలించుకుంది. మనసు చిరునామా మారుతున్నది గమనించగలరు అన్న గమనిక ధరించి కొత్త ఎడ్రెస్‌కి వెళ్ళడానికి ఉబలాటపడసాగింది. బ్రహ్మ ఆ యువతిని ఐదడుగుల నాలుగంగుళాల పొడవుతో సృష్టించడానికి కారణం ఏమిటి అంటే తన పక్కన నుంచుంటే అందరూ జంట బాగా కుదిరిందని అనుకోవాలని అన్న ఊహ కలిగింది అతనికి. ఆమె నాసిక అంత సూటిగా ఎందుకు కొనదేలి వుంది అంటే పొరపాటున తనమీద కోపం వచ్చినా ముక్కు చివర నిలిచిన ఆ కోపం సర్రున జారిపోయి పోవటానికే అనుకున్నాడు డ్రీమ్‌గా. ఎర్రగా ఆకర్షణీయంగా వున్న ఆ పెదవులు గుసగుసగా తన పేరుని ఉచ్చరిస్తుంటే యింకెంత సొగసును ప్రదర్శిస్తాయో అని తలుచుకుంటే అతని మతిపోయింది. బుగ్గమీద కనీ కనపడకుండా నాట్యం చేస్తున్న డింపుల్‌నా లేక, చుబుకం మీద సహజమైన బ్యూటీస్పాట్ లాగా వున్న పుట్టుమచ్చనా దేన్ని చూడాలి అన్న విషయం తేల్చుకోలేక సతమతమయ్యాడు.

హఠాత్తుగా ఓ యువకుడు ''హలో!'' అని ప్రత్యక్షమవటం ఆ యువతిని కంగారుపెట్టింది. అతను మతిపోయిన వాడిలాగా తన వంక చూస్తూ వుండటంతో గౌతమ్‌ని ఈవ్ టీజర్ అనుకుంది. ''ఏయ్ మిస్టర్!'' అంది. కాలేజీ జీవితంలో ఎంతోమంది చెంపలు పగలగొట్టిన ఆమెకి నున్నగా పచ్చగా వున్న గౌతమ్ చెంప చాలా ఆకర్షణీయంగా కనబడింది.

గౌతమ్ తొట్రుపడ్డాడు. ''కాదండి... కార్డు తీసుకురాలేదు. పెళ్ళికూతురి పేరు గుర్తులేదు. అందుకనే వెతుకుతున్నాం'' అంటూ తడబడ్డాడు. అతని టెలిగ్రాం భాష ఆమెకి ఏమాత్రం

అర్థం కాలేదు. అప్పటికి వినయ్ మేనకోడలు గౌతమ్ వరక తిరిగింది. ''హలో స్వీటీ!'' అని పలకరించాడు గౌతమ్.

ఆ పలకరింపు తనని ఉద్దేశించి అని అపార్థం చేసుకున్న ఆ యువతి చెంప పగులుతుందని హెచ్చరించటం కోసమని చెంప... అని మొదలుపెట్టబోయింది.

'మా ఆవిడ పేరు చంప... నిజంగా చెంపకి చేర డేసి కళ్ళు' అని వినయ్ 'చంప', 'చెంప' అన్న రెండు పదాలు ఒకే విధంగా పలకటం గుర్తుకు వచ్చింది గౌతమ్‌కి. అప్రయత్నంగా ''చెంపకు చార డేసి కళ్ళు'' అన్నాడు పైకి.

తనని కామెంట్ చేస్తున్నాడని భావించిన ఆ యువతి ఇక ఉపేక్షించకూడదని ''ఇడియట్'' అని అతని చెంప మీద కొట్టి వెళ్ళిపోయింది.

జూలియట్ రోమియోని ఆ విధంగా కొట్టి వుంటే వారి కథ అంతటితో ఆగిపోయివుండేది. అందుకు భిన్నంగా గౌతమ్ ప్రేమ ఇనుమడించింది.

అతని పక్కగా వచ్చి బాలరాజు అన్నాడు ''చూడు ఆడవాళ్ళు ఎంత కసిగా ఉన్నారో! వాళ్ళని నమ్మరాదు!''

ఆ మాటలు గౌతమ్‌కి సరిగా వినబడలేదు. ''నా హృదయాన్ని స్వీకరిస్తుందా ఆమె!'' అని అడిగాడు.

''స్వీకరించదు. స్వీకరించేదయితే నీ చెంప ఎందుకు పగలకొడుతుంది? అందునా వేయి దేవుళ్ళకి మొక్కుకో స్వీకరించకూడదని. అనుభవంతో చెబుతున్నాను''

అతని మాటలు ఖాతరు చేయకుండా అన్నాడు గౌతమ్ ''ఆమె ప్రేమ పొందటానికి ఏడు సముద్రాలు ఈదటానికి మూడు చెరువుల నీళ్ళు తాగటానికిగాని నేను సిద్ధమే!'' తన ప్రకటనలో సగం దాదాపుగా అతి త్వరలో నిజం కాబోతున్నదని అతనికి తెలియదు.

వినయ్ మేనకోడలు ఆ యువతి వెళ్ళిన దారిలో ప్రయాణం చేసి ఐదు నిముషాలలో వినయ్ పెళ్ళి జరిగే స్థలం కనుక్కున్నారు.

''నేను అర్జంటుగా పురోహితుడ్ని కలిసి ఆయన పెళ్ళిళ్ళు చేసి ఎంత మందికి ఎంత అన్యాయం చేశాడో, చేస్తున్నాడో వివరించాలి!'' అంటూ ఆటో దిగగానే బాలరాజు వెళ్ళిపోయాడు.


గౌతమ్, వినయ్‌ని కలవగానే బాలరాజు గురించి హెచ్చరించాడు. కొంచెం సేపు మాట్లాడాక ''మీ అక్కయ్యని, స్వీటీని పలకరించాలిరా!'' అంటూ కదిలాడు.

అతను ఊహించినట్లుగానే అతని హృదయచోరిణి వినయ్ అక్కయ్యతో మాట్లాడుతున్నది. అసలు సంగతి తెలుసుకుని ఆమె నిర్ఘాంతపోయింది. సిన్సియర్‌గా సారీ చెప్పింది. ''క్షమించండి! చాలా పొరపాటు చేశాను! సారీ!''

''అయ్యో! మా గౌతమ్ నీకు రౌడీలాగా కనబడ్డాడా? అన్యాయం!'' వినయ్ అక్కయ్య ఆశ్చర్యపోయింది. ''ఎంత మంచివాడో తెలుసా? చాలా మంచి ఉద్యోగం చేస్తున్నాడు!'' అడగకపోయినా మంచి కాండక్టు సరిఫికెట్ అక్కర్లేకపోయినా మంచి వివరాలు యిచ్చినందుకు ఆవిడకి మనసులో థాంక్స్ చెప్పుకున్నాడు గౌతమ్.

''నా పేరు గౌతమ్!'' ఆమె వంక ప్రశ్నార్థకంగా చూస్తూ అన్నాడు.

''నా పేరు వర్ష!'' తీయగా అంది. ఆడపెళ్ళివారి తరఫున అరేంజ్‌మెంట్స్ చూస్తున్న వర్ష అంది, ''మీరు స్నానం చేసి త్వరగా వస్తారా? భోజనాలు వడ్డి



**డబీజ్ బిపాషా**

మోడలింగ్‌లో ఉంటే ఎదుగుదలే వుండదు. హైగా క్రియేటివిటీ కూడా వుండదు. అందుకే మోడలింగ్ రంగం నుంచి సినిమా రంగానికి షిఫ్టయిపోయాను. నిజానికి రెస్టారెంట్ నడపాలని నాకు చాలా కోరికగా వుండేది. కానీ ఇప్పుడు వీలుపడదు. కొన్నేళ్ళుగా చేస్తున్న మోడలింగ్‌కు ఫుల్‌స్టాప్ పెట్టేశాను. సినిమాల్లో వున్న గ్లామర్, కీర్తి, మనీ, మజా మరిదేంట్లోనూ వుండదు అంటుంది బిపాషా బసు. అవునుమరి! అన్నీ అలవాటయ్యాక బ్యాకవమంటే ఎలా కుదురుతుంది!

స్తున్నాం!''

తనని వర్ష జులాయి అని పొరపడటం వల్లనే ఇప్పుడు ఆ పొరపాటుకి సిగ్గుపడి తనంటే కొంత యిష్టపడుతున్నదని తోచింది గౌతమ్‌కి. ఆ యిష్టాన్ని అభిమానంగా ఆ తర్వాత ప్రేమగా మలచుకోవటం తన తక్షణ కర్తవ్యం... ఎలా?

''హాచ్! హాచ్!''

ఉలిక్కిపడి ఆలోచనలలోంచి బయటపడ్డాడు గౌతమ్. తుమ్ముతున్న బాలరాజు కనబడ్డాడు. ''పాపం ఆ పురోహితుడు నాతో పూర్తిగా ఏకీభవించాడు. ఆయన భార్య గయ్యాళిదిట... ఆయనకు గుట్కాలు, సిగరెట్లు యిచ్చి నశ్యం డబ్బా తీసుకున్నాను!'' అన్నాడు యింకోసారి నశ్యం పట్టిస్తూ.

★★★


సీట్‌గా తయారయ్యాడు గౌతమ్ ''నువ్వు అలా అద్దంలో చూసుకోవటం ఇది నలభై రెండవ సారి తెలుసా? నాకు తెలిసినంతవరకు మా మిత్ర రికార్డు ముప్పై ఆరు మాత్రమే!... నిన్ను చూస్తుంటే నాకు ఏదో అనుమానంగా ఉంది'' అన్నాడు బాలరాజు.


''మనం త్వరగా భోజనాలకి వెళ్ళాలి. నీ అనుమానాలు అటక మీద పెట్టు. అక్కడ వర్ష వడ్డిస్తున్నదట. త్వరగా రా''

''ఇందాక చెంపమీద వడ్డించిన అమ్మాయేనా?'' నశ్యం దట్టించి అన్నాడు బాలరాజు. ''ఇప్పటి వరకూ ఒక్క వినయ్‌గాడికే సానుభూతి తెలపాలి అనుకున్నాను. ఇప్పుడు నువ్వూ చేరావా ఆ లైన్‌లో... ఓరిదేవుడా!'' నిట్టూర్చాడు. నశ్యం ముక్కులో వుండగా నిట్టూర్చటం ఎంతో తీవ్ర పరిణామాలకి దారి తీస్తుందని ఎంతో చేదుగా అవగతమయింది బాలరాజుకి.

తుమ్ములతో సతమతమవుతున్న మిత్రుడ్ని పట్టించుకోకుండా నల్ల బెల్టు బాగుందా, బ్రౌన్ రంగుది అయితే బాగుండేదేమో అనీ షూ లేసులు వర్షకి నచ్చుతాయో లేవో అని తీవ్రంగా ఆలోచించసాగాడు గౌతమ్.

తుమ్ముల ఉధృతం తగ్గాక బాలరాజు అన్నాడు




''నాకు ఆ నల్ల ప్యాంటు నల్ల షర్టు సంతాప సూచకంగా బాగుంటుంది...''

''నువ్వు అలా దిష్టి బొమ్మలాగా వస్తే నీ పక్కన కూర్చోను'' అన్నాడు గౌతమ్ తన పక్కన బాలరాజు కూర్చోవటం వల్ల తనకు ఎంతో ఉపకారం జరగబోతున్నదని తెలియక.

మంచినీళ్ళ జగ్ పట్టుకుని హడావిడిగా వున్న వర్ష, గౌతమ్‌ని చూసి చిన్నగా నవ్వింది. అతను పరవశించిపోయాడు.

అతని గ్లాసు నిండా నీళ్ళు వుండటంతో వర్ష పక్కకి కదిలి బాలరాజు గ్లాసులో నీళ్ళు పోయసాగింది. ఒక్క గుక్కలో గ్లాసు ఖాళీ చేశాడు గౌతమ్. వెళ్ళిబోతూ అనుకోకుండా అది గమనించి అతనికి ఎదురుగా వచ్చి గ్లాసు నింపింది. ఆమె కదలకూడదని, దూరమవకూడదని ఆ నీళ్ళు తాగేశాడు. అతను అల్లరి చేస్తున్నాడని స్ఫురించింది వర్షకి. మళ్ళీ గ్లాసు నిండా నీళ్ళు పోసింది. మళ్ళీ... మళ్ళీ... జగ్ ఖాళీ అయింది.

వర్ష జగ్ నిండా నీళ్ళు తీసుకుని మళ్ళీ వచ్చింది. తనని సమీపిస్తున్న వర్షని చూస్తుంటే విష్ణువు మోహినీ అవతారం ఎత్తటం వెనకాల వున్న లాజిక్ అర్థమవసాగింది గౌతమ్‌కి.

ఈసారి కూడా అతను పూర్తి జగ్ నీళ్ళు తాగేటప్పటికి వర్ష స్నేహితురాళ్ళకి, చుట్టుపక్కల వున్నవారికి (ఒక్క బాలరాజుకి తప్ప... అతను గారె ముక్కని గులాబ్‌జాబ్‌ని ఉపయోగించి విస్తర్లో హాకీ ఆడుతున్నాడు) జరుగుతున్నది ఎంతో వినోదాత్మకంగా మారుతున్నదని అర్థమవసాగింది. అందరూ తమ ఇద్దర్నీ ప్రత్యేకంగా గమనిస్తున్నారని అవగతం చేసుకున్న వర్షకి సిగ్గుగా వుంది. ఇబ్బందిగానూ వుంది.


వర్ష ఫ్రెండ్స్ ఆమెని రెచ్చగొట్టారు. ఆమెకి జగ్ నిండా నీళ్ళు యిచ్చి తామూ రెండు జగ్‌లు తీసుకుని వచ్చారు. గౌతమ్ గుండె గుభేలు మంది. అప్పటికే రెండు జగ్‌ల నీళ్ళు తాగి వున్నాడు కదా! కడుపులో ఓ రకమయిన కలవరం మొదలయింది. కాని ఇప్పుడు నీళ్ళు తాగలేనని నీరుకారిపోతే పరువుపోతుంది. ఎలాగయినా వర్షని ఇంప్రెస్ చేయాలి. అంతేగాని పిరికిపందలా వెనుతిరగటమా? నెవర్... అనుకున్నాడు. ఎన్నో గ్లాసుల నీళ్ళలో మునిగిపోయిన గుండెని కూడగట్టుకుని ''ఎందుకో హైదరాబాద్ నీళ్ళు ఎంతో తీయగా వున్నాయి. ఇంకా ఇంకా తాగాలనిపిస్తున్నాయి'' అన్నాడు. తరువాత గుసగుసగా వర్షకి మాత్రమే వినబడేటట్లు ''బహుశా మీ చేతి మహత్యం కాబోలు'' అన్నాడు.

సిగ్గుతో ఆమె బుగ్గల గులాబీలు పూశాయి. లజ్జా భారంతో బరువెక్కిన రెప్పలు అతని మదిలో మల్లెలు కురిపించటానికా అన్నట్లు వాలాయి. పెదవుల మీద పూచిన చిరునవ్వు జాజిపూల నుండి సుతారంగా వీచిన గాలిలాగా అతని హృదయాన్ని చుట్టి మత్తులో చిత్తు చేసింది. ఆ మత్తు ఇచ్చిన బలంతో ఇంకో జగ్ నీరు తాగాడు. అప్పటికే పొట్ట నిండా వున్న నీరు సుడిగుండాలు సృష్టిస్తున్నది. అతని గుండె, ఊపిరితిత్తులు, ఉదరవితానము, లివర్, కాలేయము, పాంక్రియస్ మొదలైనవి స్థాన భ్రంశం చెంది ఒకదానితో ఒకటి యుద్ధం చేస్తున్నట్లు కల్లోలం మొదలైంది.

వర్ష చేతికి నిండు జగ్ అందించింది ఆమె స్నేహితురాలు. పిచ్చి కుక్క కరవకుండానే హైడ్రోఫోబియా అంటే ఏమిటో అర్థమవసాగింది గౌతమ్‌కి. ఇంకో రెండు స్పూన్ల నీరు కూడా తాగే స్థితిలో లేడు అతను. ప్రేమ పరీక్షలో వెనుకంజ వేయలేక వర్ష గ్లాసు నింపుతూంటే నిర్వికారంగా చూడసాగాడు. తను తాగగలడా? తాగలేకపోతే ఎలా?...

## విలనిజం

**నిజానికి ఎప్పుడూ రేప్‌లూ, గొడవలూ చేస్తూంటాము కాబట్టి అశోకా సినిమాలో డిఫరెంట్‌గా వుంటుందని పాజిటివ్ క్యారెక్టర్ చేశాను. అది కాస్తా మంచి పేరొస్తుందనుకుంటే, ఫట్టుమంది. నేనెన్నో ఆశలు పెట్టుకుని ఆ క్యారెక్టర్ చేశాను. ప్రేక్షకులకి నేను విలన్‌గానే నచ్చుతానేమో! అంటున్నాడు రాహుల్ దేవ్! అవున్మరి! ఇతగాడు అమ్రిష్‌పురికి ఎక్కువ, బిన్‌లాడెన్‌కి తక్కువ కదా!**



మిగిలిన వారికి కూడా కుతూహలంగా వుంది. అందరికీ ఆతృత పెరిగింది. ఏం జరుగుతుంది? ఇతగాడు ఇంకా ఎన్ని లీటర్లు తాగగలడు అని తినటం మాని అటు చూడసాగారు.

వారందరికీ ఆశాభంగం కలిగేటట్లు పోఖ్రాన్‌లో ఆటంబాంబులాగా గట్టిగా తుమ్మాడు బాలరాజు. నశ్యం ఘాటు అలా వుంది కాబోలు, తదేకంగా గౌతమ్‌నే చూస్తూ, నీళ్ళు పోస్తున్న వర్ష ఆ శబ్దానికి అదిరిపడింది. గ్లాసు టేబుల్ మీద పడిపోయింది. జగ్గులోని నీళ్ళు తుళ్ళి ఆమె చీరని, గౌతమ్ డ్రెస్‌ని తడిపాయి. దాంతో ఆమె అతనికి సారీ చెప్పి చీర మార్చుకోవటానికి వెళ్ళిపోయింది.

స్వప్నికావస్థలో లేచాడు గౌతమ్. ఎవరో ఏదో అడుగుతున్నారు. అతను పట్టించుకోలేదు. తన చెవులనుండి ముక్కునుండి నీరు ఎందుకు లీక్ అవటం లేదో అతనికి అర్థం అవటం లేదు. భూమికి లంబకోణం నుండి ఏ మాత్రం వంగినా నోటినుండి నీరు ఫౌంటెన్‌లాగా చిమ్మే ప్రమాదం వుందని అతనికి అనిపించింది. అందరికీ దూరంగా వెళ్ళి ఒంటరిగా కూర్చుని కలలు

# హలో ఫ్రెండ్

**ఎస్.ఓబెద్**

చదువు:బి.ఎ, వయసు: 2సం.లు, హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్: స్.ఓబెద్, కేరాఫ్ నజీర్ మోడీ జిరాక్స్, గు యాత్తం రోడ్, పలమనేరు-517408

**జనగామ మనోరంజన్**

చదువు:ఐ.టి.ఐ, వయసు 22సం.లు, హాబీలు:కవితలు రాయడం, అడ్రస్:జనగామ మనోరంజ ఇం.నెం:4-3-181, కమాన్‌రోడ్, పెద్దపల్లి-505172

**ఎస్.గౌస్**

చదువు:బియస్సీ, వయస 19సం.లు, హాబీలు:కవితలు రాయడం, అడ్రస్:ఎస్.గౌస్, సన్నాఫ్ షేక్ ర జా సాహెబ్, ఇం.నెం:13/303 ఇ-4, గండి రోడ్, వేంపల్లె, కడప-516329

**ఎం.మధు**

వయసు:23సం.లు, హాబీ :సినిమాలు చూడడం, అడ్రస్:ఎం.మధు, గుడిటివారి పల్లె, అంద్రవారిపల్లె పాకాల మండలం-517112

**జి.భూపతి**

చదువు:ఇంటర్, వయసు:20సం.లు, హాబీలు:క్రికెట్, అడ్రస్:జి.భూపతి, షాప్‌నెం:40, ఆర్టీసి కాంప్లెక్స్, కుప్పం, చిత్తూరు జిల్లా

**ఎల్.విజయ్‌కుమార్**

చదువు:బి.ఎ, వయసు:21సం.లు, హాబీలు:ఫొటోగ్రఫీ, అడ్రస్:ఎల్.విజయ్‌కుమార్, సిద్దాపూర్, ఖండగాం, బోధన్-503235

**కొండబాబు**

వయసు:26సం.లు, హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్:కొండబాబు, సన్నాఫ్ యర్రంశెట్టి శ్రీనివాసరావు, ఎల్.ఐ.జి-29, ఎ.వి.యస్.కాలనీ, హౌసింగ్‌బోర్డు, పాలకొల్లు-534260

**ఎస్.రాంప్రకాష్**

చదువు:బికాం, వయసు:25సం.లు, హాబీలు:టీవీ చూడడం, అడ్రస్:ఎస్.రాంప్రకాష్, ఇం.నెం:13-7-907, కొర్లగుంటరోడ్, తిరుపతి-517501

★

---

కంటూ వుండిపోయాడు.

★★★

సాయంకాలం వినయ్ గౌ మ్‌తో అన్నాడు ''ఏరా 'జగ్'దేక వీరా? ఎన్ని జ నీరు తాగావు? మీ అతిలోక సుందరి ఫాదర్ ఇం రాలేదని చంప అంది. వచ్చాక నీ గురించి లంగా సిఫార్సు చేస్తాం''

అతనికి థాంక్స్ చెప్పి ళ్ళి పందిట్లోకి వచ్చాడు. రాత్రి జరిగే పెళ్ళికి ఏ ట్లు హడావిడిగా అవుతున్నాయి.

వర్ష ఆమె స్నేహితురాళ్ళు పు ల మాలలు కడుతున్నారు ఒక మూలగా కూ చ్చుని. గౌతమ్‌ని చూడగానే ఒక అమ్మాయి అ ది ''ఆయనకు దాహంగా వున్నట్లు వుంది. ష్! తయారుగా వున్నావా?'' అని. అందరూ న రు.

''చాలాసేపు మీరు కన కలేదు. ఇంతకీ భోజనం చేశారా?'' వర్ష అడిగిం ది.

గౌతమ్ ఆమె ప్రశ్నకి జవాబు ఇవ్వలేదు. అతని బుర్ర వేగంగా పనిచేసింది ''ఒ డినే కూర్చుని నూట నలభై మూడవ ఎక్క నేర్చుకున్నాను. నూట నలభై మూడు ఒక నూట నలభై మూడు నుండి నూట నలభై ప గాడు తొమ్మింది వందల తొంభై తొమ్మిదులు ఒక క్షా నలభై రెండు వేల ఎనిమిది వందల యాభై ఏడు అన్నంత వరకూ క్షుణ్ణంగా నేర్చుకున్నాను''

''నిజంగా?''

''కావాలంటే పెన్ను కాయి ం కాలిక్యులేటర్ తీసుకురండి!'' అన్నాడు వర్ష ఫ్రెండ్స్‌ని వుద్దేశించి. అతను ఊహించిన ట్లు వాళ్ళిద్దరూ వెళ్ళారు, వర్షని గౌతమ్‌ని ఏకాం ంగా వదిలి.

''మీరు ఆ ఎక్కమే ఎ దుకు నేర్చుకున్నారు?'' ఏదో మెలిక వుందని గ్రహించి వర్ష అడిగింది.

గౌ తమ్ మొహం వికసించింది. ''ఐలవ్ యూ అన్న ఆంగ్లవాక్యంలో ఒక్కో పదంలో వున్న అక్షరాలకి ఇది సంకేతం. ఐ లవ్ యూ అన్న దాన్ని గాఢం ఎస్టాబ్లిష్ చేసేందుకు ఆ ఎక్కం నేర్చుకున్నాను'' ఆమె అందంగా సిగ్గు పడటాన్ని అతను తనివి రా చూశాక ఆమె ఫ్రెండ్స్ వచ్చారు.

''నూట నలభై మూడు ఇంటూ నూట నలభై మూడు ఎంత?'' అడిగింది వర్ష.

త మముకోకుండా ఇరవై వేల నాలుగు వందల నలభై తొమ్మిది అని రాశాడు. అది నిజం అని నిర్ధారించు కున్నాక వర్ష ఆశ్చర్యపోయింది. ఆ తర్వాత అతని ప్రదర్శన గొప్పగా సాగింది. వేయిలోపు ఎంత సంఖ్యనయినా నూట నలభై మూడుతో గుణిం చి చిటికెలో చెప్పసాగాడు, తప్పులేకుండా.

అందరూ వెళ్ళిపోయినా అతని వంక ఆరాధనగా చూస్తూ వుండిపోయింది వర్ష.

''నేను ఓ విషయం చెప్పనా?'' అన్నాడు అతను. ''అనువదించి చెబుతున్నాను. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను''

''నేనయితే నూట నలభై మూడు రెట్లు గాఢంగా ప్రేమిస్తున్నాను'' అప్రయత్నంగా అని సిగ్గు ముంచుకు రాగా 'బై' అని తీయగా శలవు తీసుకుని వెళ్ళిపోయింది వర్ష.

అలా చూస్తూ కలలలోకి జారబోతున్న గౌతమ్‌ని బాలరాజు తుమ్ము అలర్ట్ చేసింది. ''ఇది దొంగ తుమ్ము నెంబర్ టూ'' అన్నాడు బాలరాజు. తన వంక ప్రశ్నార్థకంగా చూసిన స్నేహితుడి భుజం మీద తట్టి కొనసాగించాడు. ''నీళ్ళు తాగలేక నువ్వు సతమతమవుతూంటే నిన్ను రక్షించాలని ఓవర్ యాక్షన్ చేశాను. అది అలా వుంచు. గౌతమ్ బుద్ధుడికి బోధి చెట్టుకింద జ్ఞానోదయం అయింది. నాకూ నశ్యంతో జ్ఞానోదయం కలిగింది. పొరపాటు నాది అయితే చిత్రని రెప్పగొట్టాను. పెళ్ళాం పుట్టిన రోజు మరిచిపోవటం ఎంత ఘోరమయిన తప్పు మరి. అది దిద్దుకోవాలని వినయ్‌గాడి పెళ్ళికి ఉండకుండా ఇప్పుడే బస్సులో హైద్రాబాద్ వెడతాను. బస్సులో నీలాగా నూట నలభైమూడో ఎక్కం నేర్చుకుంటాను! ఎంత కష్టమయినా సరే!''

''పిచ్చివాడా! ఆ ఎక్కం కష్టం కాదురా!'' ఆప్యాయంగా అన్నాడు గౌతమ్.

''వెయ్యిన్నొకటితో అంటే వన్ థౌజండ్ వన్‌తో ఓ మూడు అంకెల సంఖ్యని గుణించాలంటే ఏం చేయాలి, ఆ సంఖ్య పక్కన మళ్ళీ అదే సంఖ్య రాయాలి. అంటే వెయ్యిన్నొకటితో ఏబిసి అన్న సంఖ్యను హెచ్చవేస్తే ఏబిసి ఏబిసి అన్న అన్సర్ వస్తుంది. అర్థమయిందా? మరి వెయ్యిన్నొకటి అంటే ఏమిటో తెలుసా? నూట నలభై మూడు ఇంటూ ఏడు! అందుకని నూట నలభై మూడుతో మూడు అంకెల సంఖ్యని హెచ్చు వెయ్యాలంటే ముందుగా ఆ సంఖ్యని మళ్ళీ పక్కగా రాసుకోవాలి. అంటే ఏబిసి ఏబిసి లాగా! అప్పుడు ఆ ఆరు అంకెల సంఖ్యని ఏడుతో భాగించితే సరిపోతుంది. నూట నలభై మూడుతో పెన్ను కాయితం లేకుండా హెచ్చవెయ్యటం కష్టం గాని మూడు అంకెల సంఖ్యని ఆరు అంకెల సంఖ్యగా మనసులో ఊహించుకుంటూ ఏడుతో భాగాహరించటం తేలిక కదా!''

''నాకు అర్థమయింది. పెళ్ళాం గొణుగుతున్నదని గుణించుకోవటం కంటే తనకి కోపం కలిగించిన విషయాన్ని భాగాహరించటం వైవాహిక జీవితాన్ని తేలిక చేస్తుంది'' అన్నాడు బాలరాజు.

★